నేటి బీఆర్ఎస్ ధర్నాను పెద్ద ఎత్తున నిర్వహించాలి

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణ కాలనీ, జనవరి 5 : ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేలు ఇస్తానని హామీ ఇచ్చి, నేడు రూ.12వేలు మాత్రమే ఇస్తానని నిస్సిగ్గుగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టాలని భూపాలపల్లి మాజీ ఎమ్మె ల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు భూపాలపల్లి నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాల్లో, జి ల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేడు(సోమవా రం) పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో ని ర్వ హించాలని ఆయన తెలిపారు. తె లం గాణలో రైతులను ఆదుకుంటామ ని, అద్భుతాలు సృష్టిస్తామని పోజులు కొట్టి.. కోతలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఎక రాకు రూ.12వేలు వద్దు, రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల రైతు ఋణమాఫీ పూర్తి స్థాయిలో మాఫీ చేయాలన్నారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 బోనస్ అందించాలని కోరుతూ భూపాలపల్లి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, రైతు సోద రులు పెద్దఎత్తున పాల్గొని ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలు పునిచ్చారు. మన పోరాటం రైతు సంక్షేమం కోసమేనన్న నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమించాలని సూచించారు.

రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

బడే నాగజ్యోతి

ములుగురూరల్, జనవరి 5 : కట్టు కథల కాంగ్రెస్ ప్రభు త్వం రైతు భరోసాపై మాట తప్పి రైతులను దగా చేసిందని ములుగు జడ్పీమాజీ చైర్‌ప ర్సన్, బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి విమర్శిం చారు. ఆదివా రం ఆమె ఒక ప్రకటనల విడుదల చేశా రు. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చి న వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి నేడు మాట తప్పిందని అన్నారు. రైతులకు ఏడాదికి రూ.15వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో చేర్చి ఇప్పుడు రూ.12వేలు ఇస్తామని అనడం రైతులను వంచించడమేనని తెలిపారు. కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా రేవంత్‌రెడ్డి సర్కార్ యావత్ రైతాంగాన్ని మోసం చేస్తున్నదని తెలిపారు. నిబంధ నల సాకు చూపిస్తూ రూ.12వే లకు కుదించడం అన్యాయమని ఆవే దన వ్యక్తం చేశారు. రైతు భరోసాపై మాట తప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420హామీలను అమలు చేయించ డంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ఉద్యమిస్తామని నాగ జ్యోతి తెలిపారు.

అమ్మానాన్న ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి వచ్చా

డాక్టర్ పానుగంటి సుచరిత

సుచరితను సన్మానిస్తున్న ఆర్ఎంపీల బృందం

గణపురం, జనవరి 5 : అమ్మా నాన్న పానుగంటి సంతోష్‌కుమా ర్-శిరీష ప్రోత్సాహంతోనే ఈ స్థా యికి వచ్చానని మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన ఎం బీబీఎస్ డాక్టర్ పానుగంటి సుచరిత అ న్నారు. మండలకేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నడిగోటి రాములు ఆధ్వ ర్యంలో ఆదివారం డాక్టర్ సుచరితను సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుచరిత మాట్లాడుతూ నాన్న ఆర్ఎం పీగా పనిచేస్తూ తనను చదివించాడని, ఆయన స్ఫూర్తితో ఎంబీబీఎస్ పూర్తి చే సి గణపురం, బుద్ధారం గ్రామాల్లో డాక్ట ర్‌గా పనిచేస్తున్నానని అన్నారు. తాను జాయిన్ అయి నెల రోజులు కూడా కా లేదని, పేషెంట్లను చూస్తుంటే వారు ఇ చ్చే ఆదరాభిమానం మరిచిపోకుండా ఉందన్నారు. పేద ప్రజలకు సేవ చేయ డంలో ఉన్న తృప్తి ఎందులో లేదన్నా రు. అందుకే తను ఈ వృత్తిని ఎంచుకు న్నట్లు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకా రంతో ప్రజలకు మరింత సేవ చేస్తాన న్నారు. ఆర్ఎంపీ డాక్టర్లు లక్ష్మీనారా యణ, భాస్కర్, రమేశ్, విద్యాసాగర్, ధనుంజయ, జన్నయ్య, అన్వర్, కర్రు రఘు, శ్రీధర్, నగేశ్, శంకర్, అజ్మత్, సంధ్య, రవీందర్, గౌస్, శివ, అంజి, సాంబశివుడు, యాకూబ్ పాల్గొన్నారు

కరెంటు తీగలు తగిలి పశువుల కాపరికి గాయాలు

గాయాలతో ఇడిమ

మంగపేట, జనవరి 5 : మండలంలోని పాలాయిగూడెం గొత్తి కోయగూడెంకు చెందిన సోడి ఇడిమ అనే పశువుల కాపరికి అడవి జంతువుల వేట కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలాయిగూడెం సమీప గొత్తికోయగూడేంకు చెందిన సోడి ఇడిమ రోజువారీలాగే ఈనెల 4న పశువులను మేపేందుకు సమీపంలోని అడవికి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చాక పశువుల మందలోని రెండు తప్పి పోవడంతో అదేరోజు రాత్రి వెతకడానికి దోమెడ సమీప లొడుగుగూడెం శివారు అడవికి వెళ్లాడు. ఈ క్రమంలో అంతకు ముందే ఆ ప్రాంతంలో వన్యప్రాణుల కోసం వేటగాళ్లు అమర్చిన కరెంట్ తీగెలకు ఇడిమ కాలు తగిలి షాక్‌కు గురయ్యాడు. దీంతో మోకాలుకు తీవ్రగాయాలు కావడంతోపాటు, కాలి వేళ్లు రెండు తెగిపో యాయి. ఆ రాత్రి ఇంటికి చేరుకున్న అతడిని కుటుంబ సభ్యులు ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు సలహామేరకు మెరుగైన వైద్యం కోసం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

నా జీవితం ప్రజాసేవకు అంకితం

- **ప్రజలు అధైర్య పడొద్దు... అండగా ఉంటాను**
- **ప్రతి ఆదివారం వార్డుల్లో పర్యటిస్తా**
- **ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటా**
- **భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

7వ వార్డులో ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కొండపాక సాంబయ్యను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణ కాలనీ, జనవరి 5 : ఓడినా.. గెలిచినా.. నా జీవి తం ప్రజాసేవకే అంకితమని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాల పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు టీ-2 క్వార్టర్స్, 24వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో ఆయన పర్యటిం చారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు, ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలనను కలిశారు. వారిని ఆప్యా యంగా పలకరించి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మా ట్లాడుతూ టీ-2 క్వార్టర్స్‌లోని సింగరేణి కార్మిక సోదరుల సమస్యలు తెలుసుకునేందుకు, అలాగే బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు వార్డుల పర్యటన చేపట్టిన ట్లు తెలి పారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు సింగరేణి కార్మికులకు మొట్టమొదటిసారిగా వారసత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రయత్నంలో కోర్టులు అడ్డం వచ్చినా మెడికల్ అన్‌ఫిట్ కింద దాదాపు 15నుంచి 20వేల మంది సింగరేణి కార్మి కుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చాడన్నారు. సింగరేణి యువ కార్మికులు కేసీఆర్ వల్లే తాము ఉద్యోగాలు చేస్తున్నామని తనతో చెప్తున్నారన్నారు. మొన్న జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ పోటీ చేయకూడదని అనుకున్న ప్పుడు చాలా మంది అటుఇటు పోయారని, దీంతో టీబీ జీకేఎస్ ఓడిందని, మళ్లీ తెలంగాణ బొగ్గుగని కార్మిక సం ఘాన్ని బలోపేతం చేసే దిశగా అహర్నిశలు పనిచేస్తున్నా మన్నారు. ఈ రోజు ప్రజల్లో కేసీఆర్ లేని లోటు స్పష్టంగా కన్పిస్తున్నదన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయ డంలో, ముఖ్యంగా ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడంతో పార్టీని బలహీనపరిచేందుకు చేసే కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ప్రజలు గమనిస్తున్నార న్నారు. తాను శాసన సభ్యుడిగా ఒక విజన్‌తో మార్క్ చూపిస్తూ అభివృద్ధి చేశానన్నా రు. నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలు తీర్చానన్నా రు. ప్రజలు ఎవరు అధైర్య పడొద్దన్నారు. ప్రతి ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3 వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తీర్చే దిశగా ప్రభుత్వంపై పోరాడటానికి పనిచేయడంతోపాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన కొండపాక సాంబయ్య..

బీజేపీ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన బీఎంఎస్ సీనియర్ నాయకుడు కొండపాక సాంబయ్య ఆదివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి స మక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వెంకటరమణారెడ్డి గులాబీ కండువా కప్పి సాంబయ్యను పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లా డుతూ బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల పార్టీ అని, పార్టీ చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. సాం బయ్యను బీఆర్ఎస్ పార్టీ 7వ వార్డు ఇన్‌చార్జిగా నియ మించారు. కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్దూ, బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, వైస్ చైర్మన్ గం డ్ర హరీశ్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజుపటేల్, బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కొత్త హరిబాబు, మేకల రజిత, ఎడ్ల మౌనిక, టీబీజీకేస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మ య్య, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మా డ హరీశ్ రెడ్డి, పార్టీ నాయకులు బండారి రవి, గడ్డం కు మార్‌రెడ్డి, ఎండీ కరీం, సింగనవేని చిరంజీవి, కరాటే శ్రీనివాస్, కృష్ణ మూర్తి, అశోక్, టీబీజీకేఎస్ నాయకులు, సదానందం, న రేశ్‌నేత, అవినాష్‌రెడ్డి, మధు, యూత్ నాయకులు శ్రీకాం త్ పటేల్, భాస్కర్, శ్రీరామ్, మనోహర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పుట్ట మధు

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

మహదేవపూర్(కాళేశ్వరం), జనవరి 5 : మండలకేంద్రంతోపాటు మండ ల పరిధిలోని పల్లుల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కుటుంబాలకు బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం పరా మర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ రావు, మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీంఖాన్ పాల్గొన్నారు.

స్పీడ్ బోటులో ప్రయాణిస్తున్న పర్యాటకులు

లక్నవరంలో పర్యాటకుల సందడి

గోవిందరావుపేట, జనవరి 5 : పర్యాటక ప్రాంతమైన లక్నవరంలో పర్యా టకులు సందడి చేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేలాడే వంతెనలపై నడుస్తూ, సరస్సులో బోటు షికారు చేస్తూ ప్రకృతి అందాలకు మంత్రముగ్దులయ్యారు.

ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గణపురం, జనవరి 5 : తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లా యీస్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభ సందర్భంగా తెలంగాణ స్టేట్ జెన్‌కో ప్రధాన కార్యదర్శి చిలువేరు మల్లయ్య ఆర్టిజన్ కార్మికులు సమస్యలపై రాష్ట్ర కమిటీకి వినతి పత్రం ఆదివారం అందించారు. జన్‌కో రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా సెలవు ఇవ్వాలని, ఆర్టిజన్ కార్మికులు చనిపోతే వారి కుటుంబా నికి విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. పింఛన్ విధానం విద్యుత్ ఉద్యోగులందరికీ వర్తించేలా చూడాలన్నారు. ఆర్టి జన్ కార్మికులకు ఆరోగ్యకార్డు ఆన్ లిమిటెడ్ ద్వారా ఇప్పించాలన్నారు.

కార్మికులకు నెలకు రూ.26వేలు ఇవ్వాలి

మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు బండారు బాబు

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

కృష్ణ కాలనీ, జనవరి 5 : మున్సిపాలిటీల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎం ఆర్, ఫిక్స్‌డ్ పే, తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు బండారి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని చేపట్టిన 48గంటల నిరసనలో భాగంగా రెండోరోజు ఆదివారం భూపాలపల్లిలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బండారు బాబు మాట్లాడుతూ ఏపీలో ఇస్తున్న విధంగా నెలకు రూ.21వెల వేతనం, 8గంటల పని విధానా న్ని అమలుతోపాటు హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికు లకు రక్షణ పరికరాలు అందజేయాలన్నారు. అర్హతకు అనుగుణంగా ప్రమోషన్లు ఇవ్వాల న్నారు. ధర్నాకు ధర్మసమాజ్‌పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ధర్నాలో మున్సిపాలిటీ కార్మికులు సిలపాక నర్సయ్య, మట్టేవాడ కిర ణ్‌కుమార్, దుర్గం బుచ్చయ్య, రేణుకుంట్ల సురేందర్, కేతిరి రమేశ్, కడారి శ్రీనివాస్, బుస్సు రవి, మట్టేవాడ సారయ్య, టర్స్ రమేశ్, మడిపల్లి సుమన్, ఇంజంపెల్లి సురేశ్, ఆకుదారి మహేందర్, అట్టెల వెంకట స్వామి, రెబెల్లి కిర ణ్‌కుమార్, నీలల మురళీ, నోముల రాజు, పైడిపాల గోపీచంద్, ఒంటేరు రాజు కుమార్, నోముల రవి, కపారబోయిన రవి, మంచినీళ్ల దేవమ్మ, బొచ్చు రాధ, పాముకుంట్ల స్వరూప, బోరం పద్మ, కళ్లపెల్లి సరోజన, ఏకు సునీత, పప్పుల శశికళ పాల్గొన్నారు.

వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న జంపాల రవీందర్

ములుగురూరల్, జనవరి 5 : వంట కార్మికుల అక్రమ తొలగింపును నిరోధి స్తూ జీవో విడుదల చేసి వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ప్ర ధాన ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. ములుగులో ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పాఠశాల వంట కార్మికులకు ప్రకటించిన హామీలు అమలు చేయా లన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కరిం చకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యా ప్తంగా సమ్మెకు సిద్ధమవుతామని ఆయన ప్ర భుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో ము లుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తా డ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నా యిగూడెం, వాజేడు, వెంకటాపురం(నూగూ రు) మండలాల వంట కార్మికులు కన్నాల రా జకుమారి, సామల రమ, గడ్డం భా రతీ, భవా ని, కురుసం రాజకుమారి, లలిత, స్వరూప, మనక్క, లావణ్య, రాధిక, లక్ష్మి, డీ స్వరూప, కే పద్మ, షఫియాబీ, షంషాబీ, ఎం స్వరూప, కవిత, సరోజన, సుశీల, పద్మ పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న హమాలీలు

ఏటూరునాగారం, జనవరి 5 : గత ఐదు రోజులుగా మండల కేంద్రంలోని గోదాం వద్ద సివిల్ సప్లయ్ హమాలీలు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించు కోకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం హమాలీలు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా హమాలీలు మాట్లా డుతూ నూతన జీవోను వెంటనే అమలు చేయాలని కోరారు. క్వింటాకు రూ.29లు చెల్లించాలన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఆరోగ్య బీమా రక్షణ అమలు చేసి పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమ్మెలో సీపీఐ మండల కార్యదర్శి నాసర్, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సభ్యులు వెల్దండి కొండయ్య, ధానం భిక్షపతి, వెల్దండి రమేశ్, మాటేజీ కుమార్, అక్కినపల్లి రవి, బొద్దుల రాజు, పాశికంటి శ్రీధర్, గాడిచర్ల బాబు, పోగు సురేశ్, చిటమట శ్రీను ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కృష్ణ కాలనీ, జనవరి 5 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11కేవీ కృష్ణకాలనీ ఫీడర్‌పై సోమవారం మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపట్టనున్నారు. ఈ క్రమంలో మున్సిపల్ పరిధిలోని కృష్ణకాలనీ, యాదవకాలనీ, కారల్‌మార్క్స్‌కాలనీ, రాజీవ్‌నగర్‌కాలనీ, పోలీస్‌స్టేషన్ రోడ్డు, తహసీల్దార్ కార్యాలయం రోడ్డు, మెయిన్‌రోడ్డు ప్రాంతాల్లో నేడు (సోమ వారం) ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయను న్నట్లు విద్యుత్‌శాఖ భూపాలపల్లి పట్టణ ఏఈ కే విశ్వాస్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ములుగురూరల్, జనవరి 5 : ములుగు మండలంలోని మల్లంపల్లి జడ్పీఎస్ఎస్ పాఠశా లలో ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2001-2002 బ్యా చ్‌కు చెందిన విద్యార్థులు పాఠశాలకు చేరుకొని నాడు విద్యాబుద్ధులు నేర్పిన హెచ్ఎం గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు సుదర్శనాచారి, రాంబ్ర హ్మాచారి, సుకుమార్, విజయలక్ష్మి, చలం, స్వ రూప, నవీన్, సత్యనారాయణ, రామస్వామి, నరేంద్రాచారి, భాస్కర్‌ను పూలమా లలు, శాలువాలతో ఘనంగా సన్మా నించారు. అ నంతరం గతంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన తోటి స్నేహితుడు సా రంగపాణి కుటుంబా నికి రూ.78వేల ఆర్థిక సాయం అంద జేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రస్తుత హెచ్ఎం తిరుపతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ పాఠశాలలో 2010-11లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా ని ర్వహించారు. 15ఏళ్లకు వారంతా ఒక్కచోట క లుసుకుని ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసు కున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నే ర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించా రు. 2024-25 పదో తరగతి విద్యార్థులకు పరీ క్ష ప్యాడ్‌లు, మెటీరియల్స్ అందించారు. ఐఐ టీ తరగతులు నిర్వహించడానికి పాఠశాలకు డీజీ టీవీ బహూకరించినట్లు కరస్పాండెంట్ ఎం డీ రాజమహమ్మద్ తెలిపారు. అదేవిధంగా 2024 డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా సెలక్ట్ అయిన పూర్వవిద్యార్థులు ముప్పిడో జు కావ్య, మానస, జిల్లా కోర్టులో ఉద్యోగం చే స్తున్న దొడ్డి దేవేందర్‌ను మిత్రులు సన్మానిం చారు. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు బుర్ర పవన్‌కుమార్, ప్రశాంత్, తిరుపతి, ప్రవీణ్, సాయితేజ్, మానస పాల్గొన్నారు.

ములుగు రూరల్ : పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు

చిట్యాల : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నూతన కమిటీని అభినందిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

బీఆర్ఎస్ పార్టీ 24వ వార్డు కమిటీ ఎన్నిక

కృష్ణ కాలనీ, జనవరి 05: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొంతమంది బీఆర్ఎస్ పార్టీని వీడడంతో శనివారం కారల్ మార్క్స్ కాలనీలో 24 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కమిటీని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. బీఆర్ఎస్ పార్టీ 24 వ వార్డు అధ్యక్షుడిగా మిరియాల శ్రీని వాస్, ప్రధాన కార్యదర్శిగా సిలివేరి మురళి, యూత్ అధ్యక్షుడిగా బోల వేణి సంతోష్, మహిళా అధ్యక్షురాలుగా ముసుగోటి నందినిలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి 24 వ వార్డు నూతన కమిటీ సభ్యులకు కండువాలు కప్పి అభినందించారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

వెంకటాపూర్, జనవరి 5 : జిల్లాలోని దివ్యాంగ నిరుద్యోగులు మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కారద్యర్శి పంచకపు శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ నెల 7న చల్వాయిలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించే మెగాజాబ్ మేళాలో 50శాఖల విభాగాల్లో 15వేల ఉద్యోగాలను విద్యా అర్హతకు అనుగుణంగా వివిధశాఖల నుంచి రిక్రూట్ చేసుకుంటాయన్నారు. దివ్యాంగ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాంజ విక్రయించొద్దు

ఏటూరునాగారం, జనవరి 5 : సంక్రాంతి పండుగ సందర్భంగా వ్యాపారులు పతంగులకు మాంజ దారం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తాజుద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరిం చారు. పిల్లలు, యువత ఎత్తైన భవనాల మీద పతంగులు ఎగురవేసే టప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మాంజ దారం కట్టి ఎగురవేయడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, వ్యాపా రులు మాంజదారం విక్రయించొద్దని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో బెట్టింగ్‌లు, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

బస్సు యాత్రను విజయవంతం చేయాలి

ఏటూరునాగారం, జనవరి 5 : ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 7వ తేదీన హైదరాబాద్‌లో మహాప్రదర్శన చేపట్టేందుకు ఈనెల 8న వెంకటాపురం మండలం నూగూరులో ప్రా రంభించే బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కర్రి శ్యాంబాబు కోరారు. మండలకేంద్రంలో ఆది వారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. బస్సుయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. సంఘం నాయకులు గజ్జల ప్రసాద్, వావిలాల స్వామి, వావిలాల సాంబశివ రావు, ఎంపెల్లి శంకర్, మహేశ్, లక్ష్మణ్, సురేందర్, నరేశ్‌పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

వెంకటాపురం(నూగూరు), జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీ కరణ అమలు చేయాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యామ్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రం లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు ఈ నెల 8న మండలకేంద్రం లో మాదిగ కళాకారుల బస్సు యాత్ర ప్రారంభమవుతుందని తెలిపా రు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మాదిగలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు ప్రసాద్, స్వామి, సాంబశివరావు, మల్లేశ్, మల్లిఖార్జున్, నరేశ్, రాంబాబు, మోహన్‌రావు పాల్గొన్నారు.

దళితుల భూములకు రక్షణ కల్పించాలి

వెంకటాపురం(నూగూరు), జనవరి 5 : ఏజెన్సీలో ఉన్న దళితుల భూములకు రక్షణ కల్పించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి తడి కల శివ కోరారు. ఆదివారం ఎదిర గ్రామంలో బీఎస్పీ ముఖ్యకార్యక ర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అటవీశాఖ అధికారులు దళి తులు సాగులో ఉన్న భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దళితుల భూముల రక్షణకు బీఎస్పీ ఆధ్వర్యంలో ప్రాణా శికాబద్